కర్నూలు I నంద్యాల
వార్త
11 సెప్టెంబర్, 2024 బుధవారం పేజీలు 4

# వరద బాధితులకు నిత్యావసర.. సరుకుల తరలింపు

**: కిట్లతో విజయవాడకు బయలుదేరిన వాహనాలకు జెండా ఊపిన కలెక్టర్, ఎస్పీ**



**కర్నూలు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** వరద బాధితుల సహాయార్థం 10 వేల నిత్యావసర సరుకుల కిట్లను తీసుకుని విజయవాడకు వాహనాలు బయలుదేరాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లా టిడిపి తరుపున వరద బాధితుల సహాయార్థం కోటి 50 లక్షల రూపాయల విలువచేసే 10 వేల నిత్యావసర కిట్లను తీసుకుని వెళుతున్న వాహనాలను జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని టిడిపి వారు విజయవాడలోని వరద బాధితుల కొరకు దాదాపుగా కోటి 50 లక్షల రూపాయలు విలువ చేసే పదివేల నిత్యవసర సరుకుల కిట్లను వాహనాలలో పెట్టి పంపించడం జరిగిందన్నారు. ఒక్కొక్క కిటులో ఒక కుటుంబానికి పది రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు లాంటి బియ్యము, కందిపప్పు , చక్కెర, ఆయిల్, తదితర సరుకులను పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పత్తికొండ శాసనసభ్యులు శ్యాం బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి, రాష్ట్ర గొర్రెల పెంపకదారుల అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జీలు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాశయానికి.. స్వల్పంగా తగ్గిన వరద..!

**హాలహర్వి, సెప్టెంబర్10, ప్రభాతవార్త;** ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి స్వల్పంగా వరద ప్రవాహం తగ్గిందని టీబీ డ్యాం అధికారులు తెలిపారు. మంగళవారం జలాశయానికి 28.726 క్యూసెక్కుల నీరు చేరిందని డ్యాం అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 101.23 టీఎంసీలనీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు. జలాశయం నుంచి వివిధ కాలువలకు 34.756 క్యూసెక్కుల నీరు దిగువ కాలువలకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

**- తుంగభద్ర గేట్లు మార్చాల్సిందే....**

తుంగబద్ర జలాశయానికి మొత్తం గేట్లు మార్చాల్సిందేనని నిపుణులు డ్యాం అధికారులకు సూచించారు. జలాశయం గేట్లకు మరమ్మతులు చేస్తే జలాశయానికే ప్రమాదం ఉందని నిపుణులు తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల గేట్లు జీవితకాలం 45 ఏళ్ల అని చెప్పారు. ఇప్పటికే తుంగభద్ర జలాశయం గేట్లు జీవితకాలం ముగిసి అదనంగా 25 యేళ్ల వినియోగించినట్లు వారు చెప్పారు.



# నర్సింగ్ పరీక్షల్లో.. అక్రమాలు..?

- **భారీగా కాపీయింగ్ జరిగిందంటున్న విద్యార్థి సంఘాలు**
- **కలెక్టరేట్ ఎదుట ఉన్న జిరాక్స్ సెంటర్లో మైక్రో జిరాక్స్‌లు**
- **ఇన్విజిలేటర్లు మార్పుకు కారణం కాపీలేనా..?**
- **డిఎంహెచ్ఓతో విచారణకు ఆదేశించిన కలెక్టర్**



**కర్నూలు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** రాయలసీమ జిల్లాలకు సంబంధించి జరిగిన జనరల్ నర్సింగ్ సప్లిమెంటరీ పరీక్షలలో పెద్ద ఎత్తున కాపీలు జరిగాయనే వివాదం రేగింది. ఎన్నో ఆధారాలు ఉన్నప్పటికీ తమ పరిధిలో కాపీ జరగలేదని కొందరు దబాయిస్తుండడం చోద్యంగా ఉంది. గత నెల 27వ తేదీ నుంచి ఈ నెల 4వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జనరల్ నర్సింగ్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయి. రాయలసీమ జిల్లాలకు సంబంధించి కర్నూలు జనరల్ ఆస్పత్రిలో ఒక ఎగ్జామినేషన్ సెంటర్ ఉంది. అందుకుగాను కర్నూలు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలకు సంబంధించి 40 పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు ఇక్కడ పరీక్షలు రాశారు. వారందరూ పరీక్షల్లో ఫెయిలై సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్నవారే. సదరు పరీక్షలలో పెద్ద ఎత్తున కాపీయింగ్ జరిగిందని విద్యార్థి సంఘాల నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ఎలాంటి కాపీలు జరుగలేదని కొందరు పరీక్ష నిర్వాహకులు బుకాయిస్తున్నారు. కాగా సదరు విద్యార్థులు పరీక్ష రోజు కలెక్టర్ కాంప్లెక్స్ సమీపంలోని జిరాక్స్ సెంటర్ల వద్ద గుంపులు కూడారు. అక్కడ పరీక్షల కాపీ స్లిప్పులను మైక్రో జిరాక్సులు తీయించారని అక్కడి వారు చెబుతున్నారు అందుకు సంబంధించి ఆ ప్రాంతంలో వీడియో కెమెరాల ఫుటేజ్ ఉంది. పక్క జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థినిలు ఏకధాటిగా జిరాక్స్ సెంటర్ దగ్గరికి వెళ్లడంలో ఆంతర్యం ఏమిటి అనే ప్రశ్నకు కాపీ జరగలేదని దబ్బాయించే అధికారులు గానీ ఉద్యోగులు గాని సమాధానం చెప్పడం లేదు. ఇక పరీక్షలు రాసే సమయంలో ఆస్పత్రి ప్రాంగణంలో, కలెక్టరేట్ కార్యాలయం పరిధిలో కొన్ని పాఠశాలల ఉద్యోగులు తచ్చట్లాడుతూ ఉండడం కూడా అక్కడ సిసి కెమెరాలలో కనిపిస్తుంది. అదికాక కాపీలు జరిగాయని వాదన రాగానే జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సదరు పరీక్షలకు ఉన్న ఇన్విజిలేటర్లను, సూపర్వైజర్లను మార్చేశారు. అంటే కాపీలు జరిగాయని ఆయనదృష్టికి రావడం కారణమా..? లేక ఏ కారణమూ లేకుండా సిబ్బందిని ఇబ్బంది పెట్టడమా..? అనే ప్రశ్నకు కూడా సమాధానం చెప్పలేకపోతున్నారు.

కొందరు విద్యార్థులు కొన్ని పాఠశాల యాజమాన్యాలకు ఫోన్‌పే ద్వారా డబ్బు చెల్లించారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మరి సదరు పాఠశాలల నిర్వాహకులు పరీక్ష కేంద్రానికి సంబంధించి ఎవరిని మేనేజ్ చేశారు. ఎంత మొత్తంలో చేతులు మారాయనే విషయాలపై స్పష్టత రావలసి ఉంది. ఎవరితో కొన్ని పాఠశాల నిర్వాహకులు చేతులు కలిపారు. ఎవరి ధైర్యంతో విద్యార్థినిలు మైక్రో జిరాక్స్ స్లిప్పులు తీసుకుని పరీక్ష హాల్లోకి వచ్చారు. ఈ విషయాలపై స్పష్టత రావడం లేదు. కొన్ని కొందరు విద్యార్థి సంఘాలు నాయకులు ఈ విషయంపై బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పైగా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు.

• వివరాలు 2లో



చదువుకునే రోజులు పోయి చదువు'కొనే' రోజులు వచ్చాయి... మెరిట్ లేకుండా డబ్బుతో సీట్లు ఇచ్చే విద్యాసంస్థలు న్నాయి... హాజరు లేకున్నా డబ్బుతో హాజరు వేసే సంస్థలూ వచ్చాయి. చివరకు పరీక్షలు సైతం డబ్బుతో పాస్ అయ్యే పరిస్థితి వస్తుంది... చదవకపోయినా కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇన్విజిలేటర్లను డబ్బుతో కొని విద్యార్థులు కాపీ కొట్టేందుకు సహకరిస్తున్నారు. అందుకు పెద్ద మొత్తాల్లో డబ్బు చేతులు మారుతుంది. ఈ పరిస్థితిలో నిజాయితీ కల్గిన పాఠశాలల నిర్వాహకులు, విద్యార్థులు నష్టపోతున్నారు. ఇందుకు కారణమయ్యే మధ్యవర్తులను కట్టడి చేస్తేనే సిస్టంలో మార్పు వస్తుంది... అలాంటి ఒక సంఘటనపై తాజాగా కలెక్టర్ విచారణకు ఆదేశించడం శుభపరిణామం.

# దాతలు ముందుకు రావడం అభినందనీయం

**: సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.25 లక్షలు అందించిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీ - మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షలు అందించింది. మంగళగిరిలోని ఏపీఐఐసి కార్యాలయంలో కంపెనీ ప్రతినిధులు మంత్రి టీజీ భరత్‌ను కలిసి రూ.25 లక్షల చెక్కును అందించారు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాల కృషిచేస్తుందని చెప్పారు. ప్రజలను వరద కష్టాల నుండి బయటకు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతు నారని తెలిపారు. రూ.25 లక్షలు అందించిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాన్ని టీజీ భరత్ అభినందించారు.





# నల్లమలలో వెలసిన పురాతన దేవుళ్ల విగ్రహాలపై..

# దేగా కన్ను..!

**: దేవుళ్ల విగ్రహాల తలలో వజ్రాలు, బంగారం ఆశతో ధ్వంశం**

**: ఎంతో ప్రసిద్దిగాంచిన పురాతన ఆలయాలు చిన్నాబిన్నం..**

**: చరిత్రలుగా చెప్పే విగ్రహాలను రహస్యంగా ఎత్తుకెళ్తున్న మాపియా ముఠా**



**ఆత్మకూరు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** నల్లమలలో మాఫియా ముఠాను మీతిమీరి పోతున్నాయని చెప్పవచ్చు. ఎంతో అద్యాత్మిక చరిత్ర గాంచిన దేవుళ్ల విగ్రహాలను రాజులు పరిపాలించే సమయంలో వారి మొక్కులు తీర్చడంతో ఎంతో మంది భక్తాదులు వివిద రూపంలో వెలసిన దేవుళ్ల విగ్రహాలను ఏర్పాటు చేసుకోని భక్తిపర్వశంలో ఉండి పూజలను కొనసాగిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే కొందరు మాపియా ముఠగా ఏర్పాడి చరిత్రలుగా చెబుకునే దేవాలయాలలో దేవుళ్ల విగ్రహాల తలలను ఎత్తుకొని పోయో దుండగులు ఉన్నారంటే నమ్ముతారా అవును నల్లమల అడవులో ఎన్నో సప్త శివాలయాలు చరిత్ర గాంచిన పురాతనమైన ఆలయాలు ఈ ప్రాంతంలో ఎన్నో ఉన్నాయి. దేవుళ్ల విగ్రహాల తలలను ఎందుకు తీసుకెళ్తున్నారో వాటి వలన ఉపయోగం ఏమిటి అనే విషయాలపై ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం.. శ్రీకృష్ణదేవరాయుల పరిపాలనకు ముందు నల్లమలలో మెట్ల మార్గంగా శ్రీశైల పుణ్యక్షేత్రానికి ఇతర ప్రాంతాల నుంచి నల్లమల అటవీ మార్గంలో పాదయాత్రగా తరలి వెళ్లేవారు భక్తిపర్వశంలో ఉండి శ్రీశైలంలో వెలసిన బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం వెళ్తాన్న భక్తాదులకు కొరుకున్న మొక్కులు తీర్చేదైవంగా బావిస్తారు. నల్లమలలో ఎన్నో పురాతనమైన ఆలయాలు నేటికి చరిత్రగా మిగిలాయని చెప్పవచ్చు...







2లో

# వరద బాదితులను ఆదుకోవడం మన భాద్యత

**- డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**

**- రూ.6లక్షలు ఆర్థిక సహాయం అందించిన అప్పన్న హస్తాలు**



**కోడుమూరు,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ఆకాల వర్షాలకు సంభవించిన వరద తాకిడికి సర్వం కోల్పోయిన విజయవాడలోని బాదిత కుటుంబాలను ఆదుకోవాల్సిన భాద్యత మనపై ఉందని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ భాగ్యరత్న ఆధ్వర్యంలో వరద బాదితులను ఆదుకునేందుకు స్థానిక ప్రజలకు విరాళాలు సేకరించేందుకు ప్రత్యేక శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు భారీగా ముందుకు వచ్చి వరద బాదితులను ఆదుకునేందుకు తామున్నామని భరోసా ఇస్తూ ముందుకువచ్చారు. వారంతా అందించిన ఆర్థిక సహాయాలను కోట్లకు అందించారు. దాదాపు కోడుమూరు ప్రజల నుంచి ఆరు లక్షల రూపాయల దాకా ఆర్థిక సహాయంను పోగు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కోట్ల ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాల మూలంగా నష్ట పోయిన వారిని ఆదుకోవడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్న వారమవుతామన్నారు. తాము చెప్పిన వెంటనే అన్ని వర్గాల ప్రజలంతా ఆర్థిక సహాయంను అందించిన వారందరికీ కోట్ల ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా తాము కూడా ఇది వరకే వరద బాదితులకు ఆర్థిక సహాయంను అందించానన్నారు. ఇంకా డోన్ ప్రాంతం నుంచి ఇప్పటికే అక్కడి నిత్యావసరుకులతో పాటు నగదు సహాయాలను కూడా అందిస్తున్నామన్నారు. కోడుమూరు నుంచి సేకరించిన ఆర్థిక సహాయంను వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిలీఫ్ ఫండ్‌కు పంపిస్తామన్నారు.

**వర్థక వ్యాపార వర్గాలు నుంచి భారీగా అందించిన విరాళాలు :** కోడుమూరు పట్టణంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం నుంచి, విద్యా సంస్థలు,ప్రైవేటు కాలేజీల కెపిఎన్ఆర్,కెవిఆర్ కళాశాలల యాజమన్యాలు,బంగారు వ్యాపారస్థులు,డాక్యుమెంట్ రైటర్స్,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,రాజకీయ పార్టీల నాయకులు, ముస్లీం సంఘాల ప్రతినిధులు,మెడికల్స్,వస్త్ర వ్యాపారస్థులు, కిరాణం అసోసియేషన్ నుంచి విరివిగా ఆర్థిక సహాయాలు అందించారు. అదే విధంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి లక్ష రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అజయ్ భాస్కర్, కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు,స్థానిక టీడీపీ శ్రేణులు కె.హేమాద్రిరెడ్డి,సి.బి లత,కె.యి రాంబాబు, కె.మధు సూదన్‌రెడ్డి, ఆంద్రయ్య,లక్ష్మయ్యశెట్టి,మధు తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ గ్రామైఖ్య సంఘంలో.. తవ్వేకొద్ది అవినీతి..!

**: విఓఎ జ్యోతిపై కేసు నమోదు.. రికార్డులు స్వాధీనం**



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 10, ప్రభాతవార్త** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అరుణోదయ గ్రామైక్య సంఘంలో శ్రీనిధి రుణాల వసూళ్లలో విఓఎ జ్యోతి చేతివాటం ప్రదర్శించిందని పొదుపు మహిళలు గత 10 రోజులుగా గగ్గోలు పెడుతున్నారు. ఈ గ్రామైఖ్య సంఘం పరిధిలో 36 పొదుపు గ్రూపులు వున్నాయి. శ్రీనిధి రుణాల వసూళ్ల గోల్‌మాల్ పై స్థానిక అధికారులు విచారణ చేయడంలో జాప్యం చేస్తున్నారని పొదుపు మహిళలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం విఓఎ జ్యోతి అవినీతిపై విచారణ చేసి ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏపిఎం అంబమ్మ, శ్రీనిధి మేనేజర్ శ్రీనివాసులు, ఏసి దేగలయ్యలు మంగళవారం మరోమారు విచారణ చేశారు. రూ.4,51,762లు మహిళల సొమ్మును జ్యోతి తన బంధువులు తీసుకున్న పొదుపు రుణాలకు జమచేసినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. ఇది ఇలా వుంటే గతంలో వాటర్‌షెడ్ల నిర్వాహణ కోసం కేటాయించిన రూ.10లక్షలు, మొక్క జొన్నల కొనుగోలులో వచ్చిన కమీషన్లో కూడా జ్యోతి రూ. 3లక్షలు స్వాహా చేసిందని మహిళలు ఆరోపించారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ చేస్తే తవ్వేకొద్ది అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తాయని మహిళలు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఏపిఎం అంబమ్మ మట్లాడుతూ జ్యోతి అవినీతి అక్రమాలపై స్థానిక పోలీసు ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు ఎస్ఐ లక్ష్మినారాయణ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. విఓఎ జ్యోతిని విధుల నుండి తొలగించి, గ్రామైక్యసంఘం రికార్డులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నివేధికను డిఆర్‌డిఏ పిడికి పంపుతున్నామన్నారు.

# శభాష్ గిత్తా.. జయసూర్య..!

**: వరద బాధితుల సేవలో.. నందికొట్కూరు ఎమ్మెల్యే**

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడలోని కొన్ని ప్రాంతాలు జలమయం కావడంతో అక్కడి వారి పరిస్థితి దినదినగండంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలుస్తున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విజయవాడ వాసులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి, వారి సేవలో నిమగ్నం కావడం పట్ల తెదేపా నాయకులు శభాష్ గిత్తా.. జయసూర్య.. అంటూ ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు. కష్ట సమయంలో ఉన్న విజయవాడ వాసులకు నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, తెదేపా సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డిల సూచనలతో నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య నందికొట్కూరు నియోజకవర్గం నుంచి లారీల్లో నిత్యావసర సరుకులు తీసుకెళ్లి విజయవాడలోని 59వ డివిజన్‌లోని బాధిత ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిత్తా జయసూర్య మాట్లాడుతూ అనుకోని విపత్తు సంభవించి ప్రకృతి కన్నెర్ర చేయడంతో విజయవాడలో కొన్ని ప్రాంతాలు వరద నీటితో పోటెత్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాత్రి, పగలు తేడా లేకుండా వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను అదుకున్నారని, వయస్సును పక్కన బెట్టి చంద్రబాబునాయుడు పని చేస్తుండడాన్ని చూసి, చంద్రబాబునాయుడు నింపిన స్ఫూర్తితో తాను కూడా వరద బాధితులకు తోచిన సాయం చేయాలని తలచి నియోజకవర్గంలో నిత్యావసర సరుకులు స్థానిక నేతల సహకారంతో సమకూర్చి బాధితులకు అందజేశామన్నారు. ప్రజలు కష్ట సమయంలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడంలో తెదేపా ఎప్పుడూ ముందు ఉంటుందని సీఎం చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేశారని జయసూర్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, ముర్తు జావలి, బాబురెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు న్యాయం చేస్తాం..

**- మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూక్, బీసి జనార్ధన్‌రెడ్డి**



**నంద్యాల, సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి** బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ అతిభారీ వర్షాలకు దెబ్బతినప్న పంటలకు నష్ట పహారము ఇచ్చే ఏర్పాట్లు చేసిన ప్రతి రైతును అదుకుంటామని రాష్ట్ర మంత్రుల యన్‌యండి ఫరూక్, బిసి జనార్ధనరెడ్డిలు అన్నారు. మంగళవారము సాయంత్రము కలెక్టరేట్ సెంటినరీ హాల్లో వర్షాల్చ వల్ల దెబ్బతిన్న పంటలు తదితర అస్తుల నష్టాలపై సంబందిత అదికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు జి.రాజకుమారి శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డారాజశేఖం రెడ్డి తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో బారీ వర్షాల వల్ల 86గ్రామాల్లో పంటలు ఇల్లు ఇతర అస్తులకు నష్టము జరిగిందని ఏ ఒక రైతు నష్టపోకుండా నష్టపరిమారము అందించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామ న్నారు. జిల్లాఓ ఇప్పటి వరకు 9958 హెక్టార్లలో 42 కోట్ల రూపాయలు విలువైన పంట నష్మటు 25 పూర్తిగా దెబ్బతిన్న పక్కా గృహాలు 230 పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఒకపాడి గేద 45గొర్రెలు మృత్యువాత పడటముతో పాటు కాటిల్‌షెడ్ కూడా దెబ్బతిన్నద న్నారు. అలాగే 206 కిలో మీటర్ల రహదారులు 24 సిడి వర్క 142 విద్యుత్....

• వివరాలు 2లో

## నర్సింగ్ పరీక్షల్లో.. అక్రమాలు..?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ ఫిర్యాదు ఇచ్చినా విమర్శలు వచ్చినా తమకు సంబంధం లేదన్న కొందరు నర్సింగ్ పరీక్షల నిర్వాహకులు దబాయించడం విడ్డూరంగా ఉంది. ఏది ఏమైనా ఈ విషయంలో జిల్లా వైద్యశాఖ అధికారి విచారణ చేస్తుండటం శుభపరిణామం. ఎన్నో సంవత్సరాలుగా జనరల్ ఆస్పత్రిలో జరిగే పరీక్షల్లో కాపీలు జరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. తాజా డీఎంహెచ్వో విచారణతో పరిస్థితి చక్కబడి... కష్టపడి చదువుకునే విద్యార్థులకు మాత్రమే మంచి మార్కులు వచ్చే పరిస్థితి రావాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఈ విషయంలో కొన్ని పాఠశాలల నిర్వాహకులు సైతం విచారణ జరుగాలని కోరుతున్నారు. కొందరి వలన కష్టపడే తమ పాఠశాలల విద్యార్థులకు కూడా చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ విషయంలో జిల్లా వైద్యాధికారి విచారణపై తీవ్ర ఆసక్తి నెలకొంది.

## ప్రతి రైతుకు న్యాయం చేస్తాం..

**(మొదటి పేజీ తరువాయి ) :** స్థంబాలు 33 స్కూళ్లఓ కిచెన్ షెడ్లు దెబ్బతిన్నాయని మంత్రులు వివరించారు. దెబ్బతిన్న పంట పొలాలను సరిగా లెక్క వేయలేదని పత్రికల్లో వచ్చిన నేపద్యమంలో వ్యవసాయ అదికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి రైతుకు న్యాయం జరిగే విదమగూ లెక్క కట్టాలని మంత్రులు అదేశించారు. చాగలమఱిరి మండలంలో చిన్నవంగలి గ్రామంలోని మల్లారెడ్డి కుంటకు గండ్లు పడి వరద నీరు వస్తుందని శాశ్వత ప్రాతిపదికన డిపిఆర్‌నివేదికలు సిద్దం చేసి పంపాలని ఇరిగేషన్ అదికారులను అదేశించారు. యస్‌ఆర్బిసి కాలనీకి వెల్లె దారిలో కుందూ నదిపై 2017 నుంఇచ బ్రిడ్జి పెండింగులో ఉదని సంబంది కాంట్రాక్టరును పిలిపించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇరగేషన్ అదికారులను మంత్రులు అదేశించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందస్తు ఇండెంట్ పెట్టుకుని రైతులకు అవసరమయ్యె యూరియా డిఏపి ఎరువులను తెప్పించాలని మంత్రుతుల అదేశించారు.కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడులూ అగస్టు 31నుండి కురిసిన బారీ వర్షాల వల్ల జిల్లాలోని 22 మండలాల్లోని 86గ్రామాల్లో పంట పొలాలు ఇళ్లు రోడ్డు దెబ్బతిన్నాయని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఇంకా దెబ్బతిన్న పంట పొలాలను లెక్క వేసేందుకు బుదవారము సాయంత్రము వరకు సమయంల ఉందని పూర్తి స్థాయిలో లెక్క కట్టి నివేదికలు తయారు చేస్తామన్నారు. ఇందుకు సంబందించి సోషల అడిట కూడా నిర్వహించి రైతులకు అవగామన కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకు 90శాతము ఈ పంట నమోదు పూర్తిఅయిందని 33శాతము పైగా పంటలు ఇఎబ్బతింటే భీమా పదుపాయం కూడా వర్తిస్తుందన్నారు. 62 హెక్టార్లలో వానిజ్య ప్టలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. జిల్లాఓ 27205 మట్టి మిద్దెలు ఉన్నాయని వర్షాలకు 276 గృహాలు దెబ్బఇన్నాయని మంత్రులకు వివరించారు. గువ్వలకుంట మల్లారెడ్డి కుంట గువ్వలకుంట చెరువులకు గండ్లు పడి పంట పొలాలోకి నీరు వచ్చిందని తెలిపారు.శ్రైలం వాసన సభ్యుడు బుడ్డా రాజశేఖరెడ్డి మాట్లాడుతూ సిద్దాపురము చెరువు పూర్తిగా నిండిందని ఏ మాత్రము వర్షం వచ్చినా బండ్ దెబ్బతినే ప్రమాదము ఉందని ముందస్తు ప్రత్యాహ్నాయ ప్రణాళికతో ప్రమాదము జరుగకుండా ర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అదికారులకు సూచించారు.

## నల్లమలలో వెలసిన పురాతన దేవుళ్ల విగ్రహాలపై.. డేగా కన్ను..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దాదాపుగా 200ల సంవత్సరాల క్రితం వెలసిన సప్త శివాలాయలలో మహపుణ్యక్షేత్రాలుగా అప్పటి రాజులు పరిపాలించే రాజులు ఎంతో మంది దైవ భక్తితో దేవుళ్లను ప్రతే ్యకంగా పూజించే వారు. అద్యాత్మికతో ఉండే భక్తాదులకు ఆలయాలను నిర్మించి చరిత్రగా చెప్పే సప్తశివాలయాల ఆలయాలు ఇలాగే ఉన్నాయి. చరిత్రగాంచిన దేవాలయాలు కృష్ణనది ఆంధ్ర తెలుగు రాష్ట్రలో మద్యలో ప్రవహిస్తున్న జలనది మార్గంలో కొండపై అంకాలమ్మ కోటను అప్పటిరాజు నిర్మించారు. ఈ కోటలో వినాయకుడు, నాగదేవత, శివపార్వతులు, ఇష్టకామాక్షి ఎంతో మంది దేవుళ్ల విగ్రహాలను ప్రతిష్టింపజేశారు. దంతాల లింగమయ్య సమీపంలో భీముడు కొలువైన ప్రదేశంగా బావిస్తున్నారు. అక్కడ స్వరంగ మార్గంన శ్రీశైలంకు వెళ్లే మార్గం ఉన్నట్లు భక్తుల నమ్మకం నేటికి అక్కడా ప్రత్యేక పూజలు కొనసాగిస్తునే ఉన్నాయి. చదువుల తల్లి సరస్వతి ఆలయం కొలనుభారతి క్షేత్రం ఏకైక నల్లమలలో అడవులో వెలసింది. సప్తనదుల సంగమేశ్వరం ఆలయం, చిన్న గుమిత్తం, పెద్ద గుమిత్తం శివపార్వతుల ఆలయాలు అప్పటిరాజులు నిర్మించిన్నట్లు చరిత్ర చెబుతుంది. నల్లమలలోని పెద్దవీరభద్రాలయం స్వామి గుడిని ప్రతిష్టింప చేశారు. ఈ ఆలయం శిథిలావ్యవస్థలో చేరుకుంది. పెద్దనాగులూటి వీరభద్రాలయం మీదుగా భక్తాదులు పాదయాత్రగా వెళ్లారు. ఈ ఆలయంలోనే ఎంతో చరిత్ర ఉన్న దేవుని విగ్రహం తలను దుండగలు ఎత్తుకెళ్లిన్నట్లు మరో సమాచారం. తిరుమత తిరుపతి తరహాలో నల్లమలలో మరో తిరుమల కొండలో వెలసిన వెంకటేశ్వరిస్వామి ఆలయానికి ప్రతి సంవత్సరం భక్తాదులు పూజలు చేసుకునేందుకు వెళ్తారు. ఈ తిరుమల కొండ ప్రాంతంలో ఉన్న ఆలయంలో పురాతనమైన విగ్రహాలను ద్వంశం చేసి శిథిలావ్యవస్థకు తీసుకెళ్లారు. నల్లమలలో రుద్రకోటేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రతిష్టానాత్మకంగా శివపార్వతుల కళ్యాణం ప్రతి మహశివరాత్రికి పండుగల నిర్వహించుకుంటారు. ఎన్నో పురాతన మైన ఆలయాలను ద్వంశం చేసి చరిత్రగా ఉన్న దేవుళ్ల విగ్రహాల తలను ఎత్తుకెళ్తన్న మాఫియా ముఠాను అరికట్టే విదంగా భద్రత కల్పించాలంటూ భక్తులు కోరుతున్నారు. ఈ ప్రదేశాలలో అటవీశాఖ ఉండడంతో కొంత నిషేదమైన్నప్పటికి గుప్తనిధుల వేటగాళ్లు అటవీశాఖ అధికారుల కన్నులు కప్పి నేటికి ద్వంశం చేస్తునే ఉన్నారు.

## ప్రమాదాలకు నిలయం జాతీయ రహదారి..!

**– సిపిఎం జిల్లా కార్యదర్శి పిఎస్ రాధాకృష్ణ**

**ఆలూరు,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** ప్రమాదాలకు నిలయంగా జాతీయ రహదారి మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి పిఎస్ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ అధ్యక్షతన ఆలూరు,పెద్దహోతూరులో ప్రమాదకరంగా ఉన్న రహదారిలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఏళ్ల గడుస్తున్నా ఆలూరు జాతీయ రహదారి పనులు పూర్తి చేయకపోవడంతో వాహనదారులు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం భారీ వాహనాలతో కర్నూలు నుంచి బళ్లారి వెళ్లే రహదారి పెద్దపెద్ద గోతులతో గుంతలతో దర్శనమిస్తున్నా సంబంధిత అధికారులు,నాయకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జాతీయ రహదారి పనులు నత్తనడకన సాగుతుండటంతో ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు మృత్యువాత పడుతున్నా రహదారి పనులు మాత్రం పూర్తి చేయలేకపోతున్నారన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికాకముందే తక్షణమే తాత్కాలిక మరమత్తు పనులు చేపట్టాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నారాయణస్వామి,హనుమంతు,వెంకటేశ్వర్లు, కృష్ణ,ఈరన్న, షాకీర్,మైనా,గోవర్ధన్ తదితరులున్నారు.

## టిఎం రమేష్‌ను కలిసిన దళిత యువకులు

**తుగ్గలి,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాంపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన దళిత యువకులు బొందిమడుగుల గ్రామంలోని ఏపి ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగను ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలుసుకుని వారి సమస్యలను వివరించడం జరిగిందని తెలిపారు. దీంతో టిఎం రమేష్ మాదిగ మాట్లాడుతూ ఎక్కడైనా మాదిగలకు ఏ సమస్య వచ్చినా చట్టపరంగా రాజ్యాంగబద్ధంగా అండగా ఉండి కుల వివక్షత,అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేస్తానని వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి దళిత యువకులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**పత్తికొండ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య,రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం,సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ,ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో కరువు పరిశీలన బృందం పట్టణ శివారులో రైతు లక్ష్మన్న పొలంలో టమోటా పంటను అలాగే అధిక వర్షాలకు నీట మునిగి,పంట దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు వేసిన పత్తి,మిరప,టమోటా,ఉల్లి,సజ్జ,జొన్న,కొర్ర తదితర పంటల అధిక వర్షాల వల్ల పంటలు అంతా కుళ్లిపోయి పాడైపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశనగ,కంది,సజ్జ,జొన్న, కొర్ర పంటలకు ఎకరాకు రూ.20వేలు,ఉల్లి,పత్తి,మిరప,టమోటా ఇతర వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్,కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య,నియోజకవర్గ కార్యదర్శి ఉమాపతి,సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాసు,నాయకులు జొహరాపురం కాశీ,నాగిరెడ్డి,భగవాన్,ఏంగిల్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టులో స్టాఫ్ నర్సులందరిని రెగ్యులర్ చేయాలి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్తః**

ప్రస్తుతం కాంట్రాక్టులో ఉన్న స్టాఫ్‌నర్సులందరిని రెగ్యులర్ చేయాలని మంగళవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అవరణలో ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భంగా రెగ్యులర్ స్టాఫ్ స్టాఫ్ నర్సులో హెడ్ నర్సుల రేటు స్టాఫ్ నర్సులు, కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు అందరు కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. జీఓ నం.115ను రద్దుచేయాలని, కాంట్రాక్టులో వున్న నర్సులందరిని రెగ్యులర్ చేయాలని, నర్సింగ్ వ్యవస్థలో ఉన్న ప్రమాణాలను కాపాడాలని నినదించారు. తక్షణమే ప్రభుత్వం వీటిపై స్పందించి ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఫిల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

**కొత్తపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్తః** మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామ పంచాయితీ ఎన్‌ఆర్‌ఈజిఎస్ ఫిల్డ్ అసిస్టెంట్‌పై మంగళవారం సచివాలయంలో ఆత్మకూరు ఏపీడి అన్వరాబేగం విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సంపత్‌కుమార్ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో సరిగా పనులు కల్పించడం లేదని, నంద్యాలో సోమవారం జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అయా గ్రామాల గ్రామస్థులు ఫిర్యాదు చేశారన్నారు. ఈవిషయంపై ఉన్నతాధికారుల అదేశాల మేరకు విచారణ చేశామన్నారు. నివేదికలు జిల్లా అధికారులకు నివేదిస్తామని అదేవిధంగా స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో గతంలో నిర్మించుకున్న మినీ గోకులం షెడ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఫిర్యాదు వచ్చినందుకు విచారణ చేపట్టామన్నారు. ఏవరికి బిల్లులు రాలేదో లబ్దిదారులతో విచారించామని చెప్పారు. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తామని బిల్లులు మంజూరు అయ్యేలా చుస్తామని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల కార్యాలయం ఏపీఓ కాశీం సాహేబ్, ఐటిడిఏ ఏపిఓ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో చెంచు గిరిజనుల అభివృద్ధికి కృషి

**: ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కేజీ.నాయక్, ఎంపిడిఓ మోహన్‌కుమార్**

**: గిరిజనుల సమస్యలపై అధికార యంత్రంగం ప్రత్యేక చొరవ**

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు**



**ఆత్మకూరు,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** నల్లమలలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి మోహన్‌కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కేజీ.నాయక్‌లు పేర్కొన్నారు. మంగళవారం నల్లమల అటవీ ప్రాంతంలోని పెచ్చెర్వు చెంచు గూడెంలో ప్రధానమంత్రి, ఆదివాసి మహ అభియాన్ కార్యక్రమంను చేపట్టారు. ముందుగా చెంచు గిరిజన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై గూడెంలో పర్యవేక్షణ కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను నల్లమలలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం అందిస్తామని అన్నారు. పెచ్చెర్వులో నివాసం ఉంటున్న చెంచు గిరిజనులకు పునరవాస కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా అధికార యంత్రాంగం ముందుకు వెళ్తామని అన్నారు. కొట్టాలచెరువు, ఇందిరేశ్వరం చెంచు గూడెలకు చెందిన గిరిజనులతో సమావేశం నిర్వహించామన్నారు. గూడెలలో పక్క గృహాలు నిర్మించే విదంగా అధికారులు చొరవ తీసుకోవాలని గిరిజనులు చెప్పడంతో ఈ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మద్యహ్న బోజనం పెచ్చెర్వు స్కూలులో ఎంపిడిఓ పరిశీలన చేశారు. ఆదివాసులకు అందే సంక్షేమ పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని వివరించారు. గిరిజనులకు విద్యా, ఉపాధి, వైద్యం, స్వయం శక్తిగా అభివృద్ధి చెందేందుకు ఐటిడిఏ ఆధ్వర్యంలో సబ్సీడి రుణాలు అందిస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పించే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. ప్రధానమంత్రి ఆదివాసి న్యాయ అభియాన్ గిరిజనులందరికి మౌళిక వసతులు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పలు సమస్యలపై అధికారులు ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపిఓ నాగార్జున, ఏపిఎం ఉమామహేశ్వరమ్మ, అంగన్‌వాడి సూపర్‌వైజర్ శివమ్మ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలు సందర్శించిన అధికారులు

**హొళగుంద,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలో ఆలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత,కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయ కర్త రాఘవేంద్ర,మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్‌దల్‌లు మంగళవారం ఇటీవల కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి,మిరప పంటలను రోగ నిర్ధారక క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పత్తిలో అధిక వర్షాలకు బ్యాక్టీరియా,శిలింద్రం వలన కాయకుళ్లు,తెగులు ఆశించి కాయలు నల్లగా మారి,కుళ్లిపోవడం జరిగిందని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి మరియు ప్లాంటోమైసిన్ 0.2గ్రాములు లీటరు నీటికి లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ ప్లస్ కాసుగా మైసిన్ 1.5గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే మిరప పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రసం పీల్చే పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి-ఏడీఏ



**గోనెగండ్ల సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** గులాబీ పురుగు రసం పీల్చే పురుగుల పట్ల పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత అన్నారు.మంగళవారం గోనెగండ్ల మండలంలోని హెచ్ కైరవాడి, తిప్పనూరు,వీరంపల్లి,పుట్టపాశం గ్రామాలలోని పంటలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడీఏ,ఏవో మాట్లాడుతూ ఈఏడాది రైతులు ఎక్కువగా పత్తి పంటను సాగు చేశారన్నారు.అయితే వర్షాలు కురియడం, ముసురు కమ్ముకోవడంతో పత్తి పంటకు గులాబీ రంగు పురుగు,రసం పీల్చే పురుగు సోకిందని వారు తెలిపారు.మండలంలోని పలు గ్రామాలలో పర్యాటించామని తెలిపారు.పత్తి పంటకు ఎర్రతెగులు,దోమ పోటు,గులాబీ రంగుపరుగు సోకడంతో పంటకు తీవ్రనష్టం వాటిల్లిందని వారు అన్నారు.పత్తిని గులాబీ పురుగు ఆశించడంతో పత్తి గుడ్డి పువ్వులు వస్తున్నాయని వారు తెలిపారు.పంట సాగు చేసిన 45రోజుల నుంచే ఈ పంటకు సశ్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.పూత మొగ్గదశలో ఉన్నప్పుడు వేపనూనే ఒక లీటర్ నీటిలో ఐదు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.క్లోరిపైరిపాస్,లేదా క్వినాల్‌పాస్,ప్రాఫినోపాస్ 2మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు.అలాగే గుడి పూలు,రాలిన గూడ,పూత,పిందెలను వేరుచేసి నాశనం చేయాలన్నారు.పంటను 150 నుంచి 160 రోజులకు మించి ఉంచరాదన్నారు.రెండు మూడు ఏళ్లకు ఒక్క సారి పంట మార్పిడి చేయాలని సూచించారు.పంటలు సాగు చేసుకున్న ప్రతి రైతు పంట నమోదు,ఈకైవైసీ చేసుకోవాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత కోరారు.

## గుర్తుతెలియని దుండగులు మస్జీద్‌లలో చోరీ

**కొత్తపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్తః** మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో మస్జిద్‌లో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మస్జీద్‌లో ఉండే గ్యాస్ సిలిండర్, ఇన్వర్టర్, బ్యాటరీ, వాక్యుమ్లక్లీనర్లను గుర్తుతెలియని దుండగులు దొంగలించారు. మంగళవారం తెల్లవారుజామున మస్జీద్ నమాజ్ చేసుకునేందుకు వెళ్లగా దొంగతనం జరిగినట్లు గుర్తించామని మతపెద్దలు, ఇమామ్‌లు తెలిపారు. ఈవిషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈవిషయంపై ఎస్ఐ ఎం కేశవను వివరణ కోరగా దొంగతనం జరిగిన మాట వాస్తవమేనని కేసు నమోదు చేసుకున్నామని విచారణ చేస్తామని వివరించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దొంగతనంపై విచారణ చేశారు. అదేవిధంగా వినాయక చవితి పర్వదినం రోజు కూడ మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో మస్జిద్ ఇన్వర్టలు దుండగులు దొంగలించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈవరుస దొంగతనాలపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసి మరోసారి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి విరాళం

**బనగానపల్లె, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయం నందు మంగళవారం ఆలయం అభివృద్ధి కొరకు తిరుపతి వాస్తవ్యులు రూ.50వేలు విరాళం అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కామేశ్వరమ్మ తెలిపారు. తిరుపతి వాస్తవ్యులు హరినాథ్ వారి కుటుంబ సభ్యులు రూ.25వేలు, అలాగే తిరుపతి వాస్తవ్యులు తిరుమలేష్ కుటుంబ సభ్యులు రూ.25వేలు ఆలయ కార్యనిర్వహణాధికారి కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలకు ఆలయ అర్చకులు, సిబ్బందికి అందజేశారు. అనంతరం దాతలచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు వరద బాధితులకు మేము సైతం

**– గోనెగండ్ల టీడీపీ నాయకులు విరాళం**

**గోనెగండ్ల సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** బుడమేరు వరద బాధితులకు మేము సైతం అంటు గోనెగండ్ల టీడీపీ నాయకులు తమ వంతు ఆర్థిక సాహయం అందజేసినట్లు మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు తెలిపారు.మండలంలోని పలు గ్రామాల నుంచి టీడీపీ నాయకులు బుడమేరు వరద బాధితులకు ఆర్థిక సహాయం సేకరించారు.ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపుతో మేము సైతం అంటు గోనెగండ్ల మండలం నుంచి ఒక్క రోజులో రూ.1.63 లక్షలను సేకరించామని తెలిపారు.బుడమేరు వరద కారణంగా విజయవాడలో పలు కాలనీలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సేకరించిన నిధులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయనిధికి జమ చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కులుమాల రాముదు,పెద్దనేలటూరు శిల్పి శ్రీనివాసులు,శేషప్పనాయుడు,పలు గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లెల్సీ కాలువలో కొట్టుకువస్తున్న కళేభరాలు

**– ఎక్కడివి అక్కడే తొలిగించాలి**

**గోనెగండ్ల సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ఎల్లెల్సీ కాలువలో రెండు మూడు రోజులకు ఒక్క సారైనా ఎదో ఒక జంతువు కళేభరం కొట్టుకువస్తుంటుంది,దీంతో ఆ నీరు మొత్తం కలుషితం అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మిగనూరు ఎగువ ప్రాంతం నుంచి కళేభరాలు నీటిలో కొట్టుకువచ్చే సమయంలో చూసిన వారు కళేభరాన్ని ఎక్కడివి అక్కడే కాలువ నీటి నుంచి తొలిగించాలని కాలువ పరివాహక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.చాలా గ్రామాల ప్రజలు ఎల్లెల్సీ నీరే వాడుతారు,కావున కాలువ నీటిని శుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

## వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్తః**

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ అన్నారు. ఆయన మంగళవారం నందికుంట సచివాలయంలో సచివాలయ అడ్మిన్‌కు ఆర్జీ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్‌లో నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం చెల్లించాలని, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందజేస్తామన్న కూటమి ప్రభుత్వ హామీని అమలు చేయాలని, 2023 ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఇన్సురెన్స్ ఇవ్వాలని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదని, జీఓ నం.22ని వెంటనే రద్దుచేయాలని, ఉచిత కరెంటును కొనసాగించాలని, చిన్న, సన్నకారు రైతులకు రూ.10 వేల పించన్ ఇవ్వాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన అన్ని పంటలకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరన్న, రైతులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం..

**కోసిగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** అన్నదానం చేస్తే మహా పుణ్యకార్యంలాంటిదని, మహాదేవుడు వినాయకుడి ఆశీర్వాదం ఉంటుందని శ్రీరామనగర్ వినాయక మిత్ర మండలి నిర్వహకులు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీరామనగర్ వినాయక యువక మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో వారు పాల్గొని భోజనంను పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ శుభకార్యం తలపెట్టినా, ఏ పని చేసేందుకు ప్రయత్నం చేసినా ముందుగా విఘ్నేశ్వరుడిని పూజిస్తే ఏలాంటి ఆటంకాలు కలుగవన్నారు. అందుకే వినాయకుడిని ప్రతి ఒక్కరు పూజించాలని, నిమజ్జనం ముందు రోజు ఇలా గ్రామస్తులకు అన్నదానం చేయడం ఎంతో శుభ సూచకమన్నారు.. ఈ కార్యక్రమంలో వినాయక మిత్ర మండలి సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు తెలుగు తమ్ముళ్ల చేయూత

**తుగ్గలి,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల కొరకు జొన్నగిరి,జి ఎర్రగుడి గ్రామాల టిడిపి నాయకులు చేయూత నిచ్చారు. మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలోని టిడిపి నాయకులు బాలన్న,విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవి,మిద్దె వెంకటేశ్వర్లు,హోటల్ మల్లి,కావలి అంజిలు వరద బాధితుల కొరకు విరాళాలు సేకరించి ఆర్థిక సహాయార్థం రూ.81వేలు,అలాగే జి ఎర్రగుడి గ్రామంలోని టిడిపి నాయకులు,మాజీ సర్పంచ్ బిసి వెంకటస్వామి,మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్,వీరశైవ లింగాయత్ టిడిపి రాష్ట్ర సభ్యులు బాధడ కౌశిక్ కుమార్‌లు గ్రామంలో విరాళాలు సేకరించి వరద బాధితుల సహాయార్థం రూ.1లక్షను పత్తికొండ పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌కు టిడిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకట్‌రాముడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర సమక్షంలో అందచేయడం జరిగిందని తెలిపారు. వరదల విధ్వంసంతో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురు చూస్తున్న విజయవాడ వాసులకు ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విరాళాలు సేకరించి వరద బాధితుల సహాయార్థం రూ.11లక్షలను ఎమ్మెల్యేకు అందచేయడం జరిగిందని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్,కొత్తూరు శ్రీరాములు,మైరాముడు,హేమాద్రి నాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.40వేలు పరిహారం ఇవ్వాలి

**ఆదోని రూరల్,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు తక్షణమే ఎకరాకు రూ.40వేలు పంటనష్ట పరిహారం ఇవ్వాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో మండలంలోని బైచిగేరి పొలాల్లో పత్తి,మిరప వేసిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని జాతీయ విపత్తుగా ప్రకటించి జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. వర్షం లేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ అధిక వర్షం రాకతో ఉన్న పంటలను కూడా పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బ్యాంకులలో అప్పులు చేసి పంటలకు ఎరువులు,క్రిమిసంహారక మందులు,కూలీలకు ఖర్చు చేశారని,చేతికొచ్చిన పంటలు అధిక వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని తక్షణమే రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రైతుసంఘం రాష్ట్ర నాయకులు జగన్నాథం,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పంపన్నగౌడ్,లక్ష్మీరెడ్డి,సిపిఐ పట్టణ,మండల కార్యదర్శులు సుదర్శన్,కల్లుబావి రాజు,సహాయ కార్యదర్శి విజయ్,నాయకులు ఈరన్న,రామన్నగౌడ్,హనుమంతు,ఈరన్న తదితరులున్నారు.

## అధిక వర్షాల వలన సంభవించిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**దేవనకొండ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాల వలన సంభవించిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం,సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్యలు డిమాండ్ చేశారు. ఏపి రైతుసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏపి రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు అధ్యక్షతన దేవనకొండ మండలంలో అలారుదిన్నె హంద్రీనీవా పరివాహక నీట మునిగిన పంట పొలాలను అలాగే అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులకు చెందిన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వేసిన అన్ని రకాల పంటలు అధిక వర్షాల వల్ల పంటలు అంతా కుళ్లిపోయి పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అన్ని రకాల పంటలు కూడా దిగుబడి లేక ఎదుగుదల లేక కుళ్లిపోయి వరదల్లో కొట్టుకుపోవడం జరిగిందన్నారు. రైతులకు ఎకరానికి రూ.35వేలు చొప్పున పెట్టుబడి పెట్టి పంటలు చేతికి రాక అతివృష్టి వలన పంట నష్టపోవడం జరిగిందన్నారు. పచ్చికరువు వచ్చి రైతులను అధిక వర్షాలు ముంచాయన్నారు. దేశానికి ఆహారధాన్యాలు పండించి అన్నం పెట్టే రైతుకు నష్టాలు వచ్చి అనేక భాదలు అనుభవిస్తున్నారన్నారు. తక్షణ ఆర్థిక సహాయం కింద ఎకరాకు రూ.50వేలు చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంపన్న,కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య,ఏపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగేంద్రయ్య,ఏపి రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కొండప్ప,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ,సిపిఐ,రైతుసంఘం మండల నాయకులు భక్త తుకారాం,రామాంజనేయులు, నాగరాజు, వీరాంజనేయులు,శ్రీనివాసులు,భాస్కర్ తదితరులున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..!

**– ఎంఈఓ-1,2 సత్యనారాయణ,జగన్నాథం**

**హొళగుంద,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ-1 టి సత్యనారాయణ,ఎంఈఓ-2 కె జగన్నాథం,పిఈటి రామదాసులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 12,13వ తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌జిఎఫ్ఐ గేమ్స్‌లో బాలురు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,బ్యాడ్మింటన్,చెస్,యోగ,అథ్లెటిక్స్, బాలికలకు అండర్-14,అండర్-17 విభాగాలలో క్రీడలు నిర్వహిస్తున్నారన్నారు. మండలంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు, మండల పరిషత్,జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

## ప్రతి రైతు పొలం ఇ-పంటలో నమోదు చేయాలి

**నంద్యాల,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** ప్రతి రైతు యొక్క పొలమును ఇ-పంటలో నమోదు చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.రాజశేఖర్ తెలిపారు. మంగళవారం పాండురంగాపురం, కానాల రైతు సేవా కేంద్రాలను సందర్శించి ఇ-పంట నమోదు, ఇకేవైసి కార్యక్రమాలను పర్యవేక్షించారు. పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అయిన పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్,మద్దతు ధరపై పంటలు కొనుగోలు మరియు ఇతర పథకాలుఅందుతాయని రైతులకు తెలిపారు. నంద్యాల మడలంలో ప్రతి గ్రామంలో 100 శాతం పంట నమోదు , ఇకేవైసి మూడు రోజులలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఓ ప్రసాదరావు, వీఏఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

## రాయితీపై ఇస్తున్న జొన్నలను సద్వినియోగం చేసుకోండి

**–పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్**

**వెల్దుర్తి,సెప్టెంబర్10,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని రామళ్లకోట గ్రామంలో ప్రత్యామ్నాయ పంటల సాగు కింద మై సీడ్స్ కంపెనీకి చెందిన లైలా,ఏకె 47 హైబ్రిడ్ జొన్న విత్తనాలు 80 శాతం రాయితీపై పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,ఏఓ అక్బర్‌బాషతో కలిసి మంగళవారం రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైబ్రిడ్ జొన్న విత్తనాలు కావలసిన రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రమును సంప్రదించి తీసుకోవాలన్నారు.రాయతీ వివరాలు(3 కేజీల ప్యాకెట్))పూర్తి ధర రూ.700కాగా రాయితీ రూ.560 పోగా రైతు చెల్లించాల్సింది రూ.140 రుపాయలు అన్నారు.ఈ రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,ఏఓ అక్బర్‌భాష,రైతు సేవా కేంద్రం సిబ్బంది సాంబశివుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రియదర్శిని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు విరాళం

**ఆదోనిలీగల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రియదర్శిని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి బ్యాంకు తరపున వరద బాధితుల సహాయార్థం రూ.లక్షను సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందించారు. ఈ మేరకు మంగళవారం చెక్కును స్థానిక ఎమ్మెల్యే పార్థసారథికి అందించారు. అలాగే బ్యాంకు సిబ్బంది కూడా ఒకరోజు వేతనం రూ.10,515 విరాళంగా చెక్కు రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయాల్లో ఉన్న ప్రజలకు తమవంతు సాయం అందించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మానవసేవే మాధవ సేవ అని, సాటి మనిషికి సాయపడాలన్నారు.

## మేము సైతమంటూ ముందుకొచ్చిన ఫ్యామిలి..

**ఆదోనిలీగల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త;** విజయవాడ, గుంటూరు జిల్లాల్లో అకాల భారీ వర్షాలతో అపార నష్టం వాటిల్లింది. వరద బాధితులను ఆదుకునేందుకు గానూ తమవంతుగా సహాయ సహకారాలను అందిస్తున్నట్లు టీడీపీ నాయకులు ఉమాపతినాయుడు తెలిపారు. ఆదోని పట్టణంలో కొంకా మీనాక్షినాయుడు ఫ్యామిలితో విరాళాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. కేవలం వరద బాధితులను ఆదుకోవాలన్న సదుద్దేశ్యంతోనే రూ.9 లక్షలు విలువ చేసే 9 వేల మందికి నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంగళవారం విజయవాడకు తరలిస్తున్నామని చెప్పారు. ఇందులో 5 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో ఉప్మారవ, కిలో చక్కెర, కిలో గోధుమపిండి, ఒక లీటర్ ఆయిల్, పావు కిలో చింతపండు, కారంపుడి, పసుపు, జిలకర తదితర సరుకులతో కూడిన కిట్లను వరద బాధితులకు అందజేస్తున్నట్లు చెప్పారు. విజయవాడలోని సింగ్‌నగర్, అయ్యప్పస్వామి గుడి ఏరియా, రాజీవ్‌నగర్, భవానీపురం, ప్రసాదపురం ఏరియా, రామవరపాడుతో పాటు 46, 47 వార్డుల పరిధిలోని ప్రజలకు సరుకులను అందజేయాలని పార్టీ అధిష్టానం తమకు ఆదేశాలు ఇచ్చిందని ఉమాపతినాయుడు తెలిపారు. ప్రతిఒక్కరూ వరద బాధితులకు తమవంతు సాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# హజ్ యాత్ర 2025కు దరఖాస్తు గడువు పెంపు-మంత్రి ఫరూక్

**: ఈనెల 23వరకు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొండి**

**నంద్యాల, సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి**

హజ్ యాత్ర యాత్ర కోసం హజ్ కమిటి అఫ్ ఇండియా హాజ్ 2025కు అన్‌లూన్ దరఖాస్తు నమోదు గడువును ఈనెల 23వ తేది వరకు పెంచినట్లు రాష్ట్ర మైనార్టి సంక్షేమ న్యావాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ ఒక ప్రకటినలో తెలిపారు. హజ్ దరఖాస్తు పారంలను పూర్తి చేయడానాకి కేంద్ర హాజ్ కమిటి మొదట అగస్టు 13వ తేదా నుంచి ప్రారంబించి చివిర తేది సెప్టెంబరు 9వ తేతది వరకు నిర్ణయించిం దని ప్రస్తుతము గడువు పొడిగించినట్లు తెలిపారు. హజ్ యాత్ర కోసం దరకాస్తులు అన్ని అన్‌లైన్ ద్వారా మాత్రము స్వీకరించ డము కోసం కేంద్రహజ్ కమిటి దేవవ్యాప్త ప్రకటన చేయడము జరగిందని తెలిపారు.



ప్రతి యాత్రికుడుతన మెషిన్ రీడబుల ఇండియన్ ఇంటిర్నేషనల పాస్ పోర్టు వ్యాలిడిటి హజ్ దరఖాస్తు ముగింపు తేదికి ముందే జారీ చేయబడి ఉండాలిని 15-1-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని తెలిపారు. వయస్సుప వయో పరిమితి లేదని అయితు శిశువుల ప్రయాణం ఉచితము కాదని పూర్తి విమాన చార్జిలో 10శాతము వసూలు చేయబడు తుందనిచెప్పారు. 2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన ఉన్న యాత్రికుడిగ చార్జి విదించబడుతుందన్నారు. హజఖ కమిటి అప్‌ఇండియా ద్వారా హజ్‌కు అర్హత జీవితికాంలో ఒక్క సారి మాత్రమే ఉంటుందని తెలిపారు. మొహ్రమ్ లేకుండా కేటగిరిలో 45 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ వయస్సుగల స్త్రీలు 4లేదా అంతకంటే ఎక్వుక మందిమహిళల సమూహాలల్లో ప్రయాణించడానికి నిబందనల ప్రకరాము అనుమతించ బడతారని తెలిపారుహజ్ 2025కు ఎంఇపకైన హజ్ యాత్రికులు మెడికల స్ట్రీనింగ్ మరియు ఫిట్నెఎస్ సర్టిపికెట పమర్పించాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా యాత్రికులు ఎబార్కేషన్ పాయింట్‌కి ప్రాదాన్యాత క్రమంలోరెండు ప్రాదాన్యతలను ఇవ్వాలని మరియు యాత్రికుల బస వ్యవది 40-45 రోజుల వరకు ఉండవచ్చుని తెలిపారు. హజ్ యాత్ర 2025 ఒక యూనిట్కుఉ కనీసము ఒకరు గరిష్టంగా ఐదుగురు పెద్దలు ఇద్దరు శిశువులు ఉండవచ్చుని తెలిపారు. హజ్ కమిటి అప్‌ఇండియా హజ్ 2024 నుండి ప్రత్యేక హజ్ సువిధ యాప్‌ను ప్రారంబించిందని తెలిపారు. దరకాస్తుల పరిశీలనను యాత్రకు సంబందించి ఇతర వివరాలను తెలియ. ఏయడము యాత్రకు అవసరమైన అన్ని సులభతరము చేయ డము కోసం భారతీయ హజ్ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలబ్య ము సౌకర్యాన్ని అందించడానాకి ఏర్పాట్లు చేసినట్లు తలెఇపారు. సమాచార సాంకేతిక తలను ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో అన్‌లైన విదానము ఎంతో ఉపయోకర ముగా ఉంటుండదని తెలిపారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి

**- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని, సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నిమజ్జనం వెళ్లే ప్రధాన దారి అయిన ఆర్ట్స్ కాలేజ్, తిక్కస్వామి దర్గా, ఎమ్మిగనూరు సర్కిల్, భీమాస్ సర్కిల్, పరిసామొహల్లా, శ్రీనివాసభవన్, ఎల్‌బి స్ట్రీట్, న్యూ ఫ్లైఓవర్, వినాయక ఘాట్ ప్రధాన దారులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనంకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు ఆదేశించారు. విగ్రహాలు వెళ్లే దారిలో రోడ్లు ఉండే ప్యాచ్ వర్ క్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు అడ్డంకులు లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో క్రేన్లు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో ఉంచుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో డిఎస్పీ సోమన్న, తహశీల్దార్ శివరాముడు, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, సిఐ సూర్యమోహన్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహానంది హుండీ లెక్కింపు

**- 49 రోజులకు రూ 35,20076**



**నంద్యాల, సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి**

మహానంది దేవాస్థానములో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఇందులో భక్తులు కానుకల రూపములో వేసినవి రూ 3520076 ఉందని అలయ సహాయ కార్యనిర వ్యహణాదికారి వెంకటేశ్వరుడు చెప్పారు. ఇందులో అలయాలలు రూ 3411230, అన్న ప్రసాదం రూ 62438, గోసంరక్షణ రూ 16408 మొత్తం 3520076 వచ్చిందని చెప్పారు. ఈ లెక్కింపు కార్యనిర్వహణాదికిర ఉప కీమీషనరు యన్‌శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణంలో దేవస్థా అబిషేక మండపము యందు నిర్వహించిన ఉభయ అలయముల హుండి యందు 49 రోజులుకు భక్తులు సమర్పించిన కానుకలని చెప్పారు. లెక్కింపులో దేవదాయ శాఖ ఎండోమెంటు ఇస్పెక్టరు శశికుమారు, దేవాస్థాన ఎఈఓ వైమదు, ఓ. వేంకటేశ్వరుడు టెంపుల ఇస్పెక్టర్లు యన్ హరినదరెడ్డి అర్ యస్ శ్రీనివాసులు మరియిఉ అలయ అర్చకులు సిబ్బంది ఏజెన్సీ వర్కర్లు వివిద జిల్లా నుండి విచ్చేసిన భ్రమరాంబిక సేవా సమితి సేవకులు తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు బాలాజీ సేవకులు పాల్గొన్నారు.

# పరవళ్లు త్రొక్కుతున్న.. గంగమ్మ..!



**: 6గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల**

**శ్రీశైలంప్రాజేక్టు, సెప్టేంబర్10, ప్రభాతావార్త**

శ్రీశైలం జలశయం వద్ద గంగమ్మ పరవళ్లు త్రొక్కుతుంది. జలశయం గేట్ల నుండి ఎగిసిపడుతూ బిరబిరా తిరుగుతూ ముందుకు దూసుకుపోతుంది. సాగిపోతూ కృష్ణమ్మ తన వంపుసోంపులతో పర్యాటకులను పలకరిస్తుంది. రివ్వున ఎగిసిపడుతున్న సుందర దృష్యంను యాత్రికులు తిలకిస్తు సందడి చెస్తున్నారు. అత్యదిక క్యూసేక్యుల బారిగా వరద నీరు సాగర్‌కు సాగిపోతుంది. శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసేక్యుల నీరు వచ్చిచేరడంతో జలశయం ఇంజనీర్లు నీటిని ఎప్పటికప్పుడు సాగనంపుతున్నారు. కేవలం గరిష్టస్థాయి నీటినిల్వలు మాత్రమే నిల్వ ఉంచుకుంటూ అదనపు నీటిని దిగువకు తరలిస్తున్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం కుడి, ఎడమగట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి ముమ్మరంగా చేయడం జరుగుతుంది. గడచిన ఇరవై నాలుగు గంటల్లో కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో 15.399 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగింది. అదే విదంగా ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 16.907మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేయడం జరిగింది. నీలం సాగర్ డ్యాంలో కృష్ణమ్మ ఉప్పొంగుతుంది. బారిగా వరద నీటితో జలకళను సంతరించుకుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీటి ఉధృతి పెరగడంతో జలశయం 06 రెడియల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 1,64,592 క్యూసేక్యుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. ఒకోక్క క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రం నుండి విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 31,094 క్యూసేక్యుల నీరు, ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి 37,116 క్యూసేక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసులాడుతుంది. ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 1,31,518 క్యూసేక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 28,490 క్యూసేక్యులు, సుంకేసుల నుండి 35,832 క్యూసేక్యుల నీరు, మొత్తం 1,95,840 క్యూసేక్యుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చి చేరుతుంది. శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం మంగళ వారం సాయంత్రం 6గంటల సమయానికి 883.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 207.9472 టియంసిలుగా నమొదు అయింది.

## బైబై గణేశా...

**- గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథులు**

**- గణనాథుడి లడ్డూ వేలం రూ.36 వేలు**



**గడివేముల, సెప్టెంబర్10, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన గడివేములలో మంగళవారంనాడు గణనాథుని నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం తదియ రోజు నుంచి కొలువుదీరిన గణనాథులు ఐదు రోజులపాటు భక్తుల విశేష పూజలు అందుకుని మంగళవారంనాడు డప్పులు, మేళతాళాలు, రంగులు, బాణసంచా వెలుగుల్లో గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. మండలకేంద్రంలో దాదాపుగా పదికి పైగా గణనాథుడు ప్రతిమలు ఉంచడంతో నిమజ్జన కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున కదిలివచ్చారు. మొదటగా వినాయకునికి పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ టపాసులు పేల్చుతూ నిమజ్జన కార్యక్రమం కొనసాగించారు. పాత బస్టాండు ఆవరణలోని శివాలయంలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించడం, ఈ లడ్డు వేలంలో యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గడివేములకు చెందిన అమరనాథ్‌రెడ్డి రూ.36 వేలకు లడ్డు వేలంపాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్‌ఐ సీసీ నాగార్జునరెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## వరద బాధితులను ఆదుకోవడం ప్రతిఒక్కరి భాధ్యత..!



**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు, సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

వరద బాధితులను ఆదుకోవడం ప్రతిఒక్కరి భాద్యత అని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం వరద బాధితుల సహాయార్థం ఆలూరు నియోజకవర్గం నుండి నిత్యావసర వస్తువుల కిట్లలోడును విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలోనే ఉంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారన్నారు. రాష్ట్రంలో వచ్చిన తుఫాను, వరదల కారణంగా విజయవాడలో నష్టపోయిన వరధ బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ప్రతి నియోజకవర్గం నుండి నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని వారి ఆదేశానుసారం మన ఆలూరు నియోజకవర్గం నుండి 1500ల నిత్యావసర కిట్లను లారీలో లోడ్ చేసి పంపించడం జరిగిందన్నారు. ఈ కిట్లలో బియ్యం 5కేజీలు, కందిపప్పు 1కేజీ, వంటనూనె 1లీటరు, ఉప్పు 1కేజీ, గోధుమ రవ్వ 1, గోధుమపిండి 1కేజీ, చక్కెర, కారం, పసుపు, పప్పు దినుసులు, సబ్బులు ఉండేవిధంగా కిట్టుగా చేసి పంపించడం జరిగిందని తెలిపారు.

## వార్షిక క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరణ

**: బ్యాంకర్లతో కలెక్టర్ పి రంజిత్ బాషా సమీక్ష**

**కర్నూలు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

2024-25 కర్నూలు జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు. 2024-25 కర్నూలు జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. వ్యవసాయ రంగంపంట రుణాలు ఖరీఫ్ రూ.2873.96 కోట్లు, రబీ రూ.1997.16 కోట్లు, మొత్తం పంట రుణాలు-రూ.4871.12 కోట్లు, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ రూ.2318.18 కోట్లు, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.88.03 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు రూ.469.51 కోట్లు, మొత్తం వ్యవసాయ రంగం రూ.7746.84 కోట్లు, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ రూ.2560.77 కోట్లు, విద్యా రంగం రూ.198.26 కోట్లు, హౌసింగ్ రూ.913.99 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలు రూ.39.65 కోట్లు, పునరుత్పాదక శక్తి రూ.32.01 కోట్లు, ఇతర రంగాలకు రూ.636.7 కోట్లు, మొత్తం ప్రాధాన్యతా రంగ రుణాలకు రూ.12128.22 కోట్లు, మొత్తం అప్రాధాన్యతా రంగాలు రూ.2940.24 కోట్లు, మొత్తం రుణాలకు రూ.15068.46 కోట్లు, ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.



## వరద బాధితులకు అసరాగా..



**ఆదోని, సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వరద బాధితులకు ఆసరాగా ఆదోని టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు రూ.9లక్షలు విలువ చేసే 1000కిట్లను విజయవాడకు పంపిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు తెలిపారు. మంగళవారం సరుకులు తరలించే వాహనాన్ని జెండా ఊపి పలువురు నాయకులతో కలిసి విజయవాడకు బయలుదేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదోనిలో ప్రజలు ఇప్పటికే ఇబ్బందిలో ఉన్నారని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మీనాక్షినాయుడు, కుటుంబ సభ్యులు కొంతమంది ముఖ్యనాయకులు కలిసి ఈ కిట్లను పంపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుబేర్‌నాథ్, తిమ్మప్ప, దేవేంద్రప్ప, బుద్దారెడ్డి, గోపాల్, రంగన్న, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు రూ.3లక్షల చెక్కు అందజేత

**-వరదబాధితుల సహాయార్థం శ్రీగిరి గోవర్ధన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ రూ.3లక్షలు విరాళం...**

**వెల్దుర్తి, సెప్టెంబర్10, ప్రభాతవార్త :**



విజయవాడ వరద బాధితుల సహాయార్థం వెల్దుర్తి మండల తెదేపా నాయకులు, శ్రీ గిరి గోవర్ధన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ తన వంతుగా రూ.3లక్షలు విరాళం ప్రకటిం చారు. ఇందుకు సంబంధించిన చెక్కును పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు మాజీ ఎంపిపి యల్.ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్ మంగళవారం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సూచనల మేరకు తన వంతుగా ఈ సహాయ సహకారాలు అందించామ న్నారు. బాధితులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన జ్ఞానేశ్వర్‌గౌడ్‌ను ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు అభినందించారు. ఈ కార ్యక్రమంలో తెదేపా నాయకులు సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, మల్లికార్జున, సూరి, హరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడొద్దు.. : ఎమ్మెల్యే



**హాలహర్వి, సెప్టెంబర్10, ప్రభాతవార్త;**

కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా వైఎస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని, కార్యకర్తలు అధైర్య పడొద్దనిచ ధైర్యంగా ఉండాలని ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన హాలహర్వి వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుల దౌర్జన్యం రోజురోజుకు పెరిగి పోతుందని ఆయన విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారన్నారు. టీడీపీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోనంకి జనార్ధననాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు అర్ధగేరి శ్రీనివాసులు, నాయకులు పరశురాముడు, బసవరాజు, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా వినాయక నిమజ్జనం

**--డిజె, డ్రమ్స్, బాణసంచా కాల్చుతూ గణనాథుల ఊరేగింపు...**



**వెల్దుర్తి, సెప్టెంబర్10, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో మంగళవారం వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో గత 4 రోజుల కిందట పూజాకార్యక్రమాలు నిర్వహించి వినాయక మండపాల్లో కూర్చోబెట్టిన గణపయ్యలను ట్రాక్టర్‌పై ఊరేగింపుగా మేళతాళాలలో, యువత నృత్యాలు, మహిళల కోలాటాలతో, రంగులు చల్లుకుంటూ, డిజె, డ్రమ్స్, బాణసంచా కాల్చుతూ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం లద్దగిరి రోడ్డులో ఉన్న హంద్రీనీవా కాలువలో గణనాథులను నిమజ్జనం చేశారు. వినాయక మండపాల్లో గణపయ్యలకు పూజలు చేసి, భక్తులకు ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు, వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు అశోక్, మల్లికార్జున పోలీస్ సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్సైలతో పాటు ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్, ఇంటెలిజెన్స్ అధికారులు సూర్యప్రకాష్, ఫరూక్ పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## క్రాస్ రెగ్యులేటర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీరు విడుదల



**పాములపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్దకు 25 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. మంగళవారం బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగు గంగ ఉప కాల్వకు 10 వేల క్యూసెక్కులు, జిఎన్‌ఎస్‌ఎస్ కాల్వకు 12 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ కాల్వకు 3 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు క్రాస్ రెగ్యులేటర్ ఏఈ దేవేంద్ర వివరించారు.

# మాజీ మహిళ జెడ్‌పిటీసీపై.. కత్తిపోట్లు..!

**- చంపేందుకు ప్రయత్నించాడని బంధువుల ఆరోపణ..**

**- కోసిగిలో కలకలం రేపుతున్న మాజీ జెడ్‌పిటీసీ మంగమ్మ హత్యాయత్నం..**





**కోసిగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

కోసిగి మాజీ మహిళ జెడ్‌పిటీసీ మంగమ్మ మంగళవారం కత్తిపోట్లకు గురైంది.. కోసిగికి చెందిన దళవాయి మంగమ్మను చంపేందు కుకురువ మల్లయ్య అనే వ్యక్తి ప్రయతి ్నంచాడని దళవాయి మంగమ్మ కుమార్తె నరసమ్మ, స్నేహితురాలు ఈరమ్మలు ఆరోపిస్తున్నారు.. గతంలో వైఎస్సార్‌సీపీ నుండి కోసిగి మండల జెడ్‌పిటిసిగా గెలిచిన దళవాయి మంగమ్మ తన పదవి సమయం అయిపోయిన తర్వాతకూడా ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి అనుచరులుగా అదే పార్టీలోనే కొనసాగుతుండేది.. కాగా ఇటీవల కాలంలో వైకాపాలో ఉంటున్న కురువమల్లయ్య అనే వ్యక్తి టీడీపీ వైపు మొగ్గు చూపడం జరిగింది.. ఈ నేపథ్యంలో కోసిగి సమీపంలోని ఉరుకుందకు వెళ్లే మార్గంలోఇద్దరు పొలాలు పక్కపక్కనే ఉండడంతో పాటు వారివారి పొలాల పరిధిలో ఇళ్లను, కాంప్లెక్స్‌లను నిర్మించుకున్నారు.. అయితేమంగమ్మ ఎదుగుదలను ఓర్వలేక ఎలాగైన అణగద్రొక్కాలని భావించిన మల్లయ్య మంగమ్మతో అప్పుడప్పుడు ఘర్షణలకు దిగే వాడనికుటుంబసభ్యులు తెలుపుతున్నారు.. ఇందులో భాగంగానే మంగళవారం మంగమ్మ తన పొలంలో నిర్మించుకున్న కాంప్లెక్స్‌లకు సంబందించి అలాగే పక్కనే ఉన్న పొలంలో ఉన్న మంచినీటి బోరు మరమ్మతులు చేసే నిమిత్తం అక్కడికి వెళ్లింది.. ఇదే అదునుగాభావించిన కురువ మల్లయ్య ఆమెతో మరోసారి ఘర్షణకు దిగాడు.. ఇద్దరి మద్య వాదోపవాదాలు జరిగాయి.. దీంతో రెచ్చిపోయిన కురువ మల్లయ్య తన వద్ద ఉన్న కత్తితో మంగమ్మ కడుపులోకి పోటు పొడిచాడు.. అక్కడే ఉన్న మంగమ్మ స్నేహితు రాలు ఈరమ్మ, మంగమ్మ మనవడు అజేయ్‌లు మల్లయ్యను పట్టుకోవడంతో భారీ ముప్పు తప్పినట్లు వారు తెలిపారు.. అలాగే పక్కనే ఉన్న పెద్దబండ రాయిని తనపై వేసేందుకు ప్రయ తి ్నంచగా వారిద్దరు పట్టుకున్నట్లు తెలిపారు.. తన తల్లిని ఉద్దేశ్య పూర ్వకంగానే చంపేందుకు మల్లయ్య ప్రయత్నించాడని, తన తల్లి మంగమ్మ ఎదుగుదలను ఓర్వలేక ఇటీవలే టీడీపిలోకి వెళ్లేందుకు సిద్దమైన మల్లయ్య ఇలాకత్తితో దాడి చేయడం జరిగిందని మంగమ్మ కుమార్తె నరసమ్మ తెలిపారు.. కత్తిపోట్లకు గురైన మంగమ్మను కోసిగిలోని ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.. కత్తిపోట్లు భారీగా జరగడంతో రక్తస్రావం జరిగి స్పృహ కొల్పోయినట్లు కడుపులో సమస్య ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు.. ఆపరేషన్ చేసిన తరువాత ఏవిషయం చెప్పగలమని వైద్యులు తెలుపుతున్నారు.. విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకుని దర్యాప్తు చేపట్టారు.. మంగమ్మపై హత్యా యత్నంతో కోసిగిలో ఈ విషయం కలకలం రేపింది..